క్లుప్తంగా

పదోన్నతి పొందిన జడ్జీలకు సన్మానం



జడ్జీలను సన్మానిస్తున్న న్యాయవాదులు

రామన్నపేట: సీనియర్ సివిల్ జడ్జీలుగా పదోన్నతి పొందిన రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ ప్రదీప్, ఎస్.చందనలను శుక్రవారం రామన్నపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, కాంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, నరేందర్‌రావు, ఉయ్యాల హన్మంత్, బి.అశోక్‌కుమార్, ఎస్.మొగులయ్య, కే.రామదాసు, జి.లింగయ్య, సత్తయ్య, ఎం.వెంకట్‌రెడ్డి, ఎస్. శ్రవన్‌కుమార్, జగతయ్య, బాలరాజు, యాదయ్య, శ్రీశైలం, దినేష్, స్వామి, రమేష్, అజీజ్ సూపరింటెండెంట్ గంగాభవాని, శివరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



ఎమ్మెల్యే వేముల వీరేశంను సన్మానిస్తున్న కొత్తగూడెం గ్రామస్తులు

రామన్నపేట: మండలంలోని కొత్తగూడెం గ్రామస్తులు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. లక్ష్మాపురం నుంచి కొత్తగూడెం వరకు సీసీరోడ్డు నిర్మాణానికి ఆర్డీఎఫ్ నిధుల నుంచి రూ.కోటి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, శంబాల వెంకటేశం, మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం తదితరులున్నారు.

టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు శోభారాణి ఎంపిక



రాజాపేట: మండలంలోని బొందుగుల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న శోభారాణి టీచర్స్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైనట్లు శారద ఎడ్యుకేషనల్ సొసైటీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఈనెల 20న అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు



విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1978– 79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో 2023–24 సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన ముత్యాల పల్లవికి సిద్ధార్థి పురస్కారం, ఆంగ్ల బాషలో అత్యంత ప్రతిభ చూపిన కడమంచి మానస వివేకకు శ్రీవిద్యా పురస్కారం, 9వ తరగతిలో ప్రతిభ చూపిన మఠం భవానికి బడుగు కమలమ్మరామస్వామి పురస్కారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కర్నె శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ఎంఎస్ కృష్ణమూర్తి, పూర్వ విద్యార్థులు బడుగు శ్రీరాములు, అంబటి ప్రమీల, కళ్లెం అంజిరెడ్డి, చింతల కరుణాకర్‌రెడ్డి, కర్నాటి సత్యనారాయణ, బొబ్బిళ్ల వెంకటేశ్వరకుమార్, దొమ్మాటి యాదగిరిరెడ్డి, కొండ లక్ష్మణ్, పాఠశాల చైర్మన్ పాలకూర్ల సత్తమ్మ పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాల అధ్యాపకులకు అవార్డులు



అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

భువనగిరి రూరల్: భువనగిరి మండలంలోని రాయగిరిలో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాల అధ్యాపకులకు ఉత్తమ అవార్డులు దక్కాయి. విశాఖపట్నంలో సిద్వి సొసైటీ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అధ్యాపకులు రాజీవ్‌కు బెస్ట్ టీచర్, ప్రియాంకకి బెస్ట్ ఉమెన్ ఎడ్యుకేషనిస్ట్ అవార్డు, సాహితీకి యంగ్ రీసెర్చర్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ పల్లె గోవర్ధన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, కళాశాల ఏఓ సునీత వారిని అభినందించారు.

రోడ్డు గుంతలమయం

రామన్నపేట: రామన్నపేట పట్టణంలోని చిట్యాల– భువనగిరి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఏడాది క్రితం రూ 8.50కోట్ల అంచనా వ్యయంతో ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. పనుల్లో నాణ్యతాలోపం, వర్షాలు తదితర కారణాలతో రోడ్డుపై చాలా చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతలు ఏర్పడిన చోట అవసరమైన మరమ్మతులు చేయించడంతోపాటు, బీటీ వేయాలని వాహనదారులు కోరుతున్నారు.



రామన్నపేట రైల్వేస్టేషన్ వద్ద దెబ్బతిన్న రోడ్డు



పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డుపై ఏర్పడిన గుంతలు



అంబేద్కర్ చౌరస్తా వద్ద..

ఆలేరును సస్యశ్యామలం చేస్తా

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: గోదావరి నీళ్లతో ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలంలోని జంగంపల్లి, దాతర్‌పల్లి గ్రామాల్లో కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా జంగపల్లి గ్రామం వద్ద ఉన్న ఓటీ 2 కెనాల్ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పాయింట్ ద్వారా యాదగిరిగుట్ట మండలంలోని దాతర్‌పల్లి, రాళ్లజనగాం, గొల్లగుడిసెలు, యాదగిరిగుట్ట, వంగపల్లి, చొల్లేరు, మహబూబ్‌పేట గ్రామాల చెరువులు నింపి, మోటకొండూర్ మండలం మీదుగా బిక్కేరు వాగు మీదుగా గోదావరి నీళ్లు వెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ మెయిన్ కెనాల్‌తో గొలుసుకట్టు చెరువులు నింపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా తుర్కపల్లి మండలంలోని మల్కాపురం డిస్ట్రిబ్యూషన్ కాలువను సందర్శించారు. కాలువ కింద ఉన్న యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, సైదాపురం, తదితర చెరువులు నింపేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాత్రి దానయ్య, గుండ్లపల్లి భరత్ గౌడ్, కాల్నె భాస్కర్, ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దాతర్‌పల్లిలో కాలువను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు: రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో బిక్కేరు వాగుపై ఏర్పాటు చేసిన చెక్ డ్యాంలో పారుతున్న గోదావరి జలాలకు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గోదావరి జలాలతో బిక్కేరు వాగు పరీవాహక ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్యయాదవ్, ఇటికాల చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ననుబోతు సమ్మయ్య, మాజీ సర్పంచ్ జోజి, పాశం సత్యనారాయణ, కొమ్ము సత్యనారాయణ, కోట విద్యాసాగర్‌రెడ్డి, అంబటి సమ్మయ్య, ఉపేందర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, పూజారి నర్సయ్య, గూడెపు పాండు, పచ్చిపాటి యుగేందర్, తీగల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజా వంచన పాలన

● డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

రాజాపేట: కాంగ్రెస్‌ది ప్రజా వంచన పాలన అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వానాకాలం పంట కోత దశకు వచ్చినప్పటికీ ప్రభుత్వం రైతుబంధు ఇంకా రూ.14వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా హైడ్రా పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో రియల్ వ్యాపారం కుదేలైపోయిందన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, నాయకులు సీహెచ్ వెంకట్‌రాం రెడ్డి, భాస్కర్ గౌడ్, మధుసూదన్‌రెడ్డి, జశ్వంత్, నర్సిరెడ్డి, బోగ హరినాథ్, ఉల్లి రమేష్, రామిండ్ల నరేందర్, విరేషం, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

భువనగిరి రూరల్: గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని అందించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం భువనగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ప్రశాంత్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ గుండురావు, ల్యాబ్ సిబ్బంది ఝాన్సీరాణి, రాజు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం: వాటర్ మెన్‌లు ప్లంబింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకరన్ అన్నారు. శుక్రవారం బొమ్మలరామారం మండల పరిషత్ కార్యాలయంలో వాటర్ మెన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరుణ కుమారి, ఏఈఈలు శిల్ప, శ్రీలత, గణేష్ , ట్రైనర్స్ రాజన్న లలిత పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపిక

రాజాపేట: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో రాజాపేట విద్యార్థులు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అండర్ 17 బాలికల విభాగంలో బొందుగుల ఉన్నత పాఠశాలకు చెందిన లోకేష్, అండర్ 17, అండర్ 14 విభాగాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన అనీల్, శ్రీచరణ్‌లు ఎంపికయ్యారని పేర్కొన్నారు. 17 బాలికల విభాగంలో పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన సాహితి, పరమేశ్వరీ ఎంపికైనట్లు తెలిపారు.

ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం

వలిగొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ ఆరోపించారు. ఈ నెల 27, 28న పెద్దపెల్లి, గోదావరిఖనిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి వర్క్ షాపు కరపత్రాలను శుక్రవారం వలిగొండ మండలంలోని దుప్పెల్లిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయి కుమార్, షాబుద్దీన్, దేవేందర్, నర్సింహాచారి, లక్ష్మీ నారాయణ, పృథ్వీ, వీరాస్వామి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులపై అధికారుల బెదిరింపులు ఆపాలి

భువనగిరిటౌన్: పారిశుధ్య కార్మికులపై అధికారుల బెదిరింపులను ఆపాలని సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ భువనగిరి అధ్యక్షుడు మాయ కృష్ణ మాట్లాడారు. సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇవ్వడం లేదన్నారు. కార్మికులపై కక్ష సాధింపు కొనసాగిస్తే సమ్మెకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో బట్టు కొండయ్య, మంజుల, శాంతమ్మ, సత్యమ్మ, బాల్ నరసింహ, రాజలింగం, శంకర్, యాదమ్మ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

వీడ్కోలు సమావేశం

భువనగిరి రూరల్: భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది జగిత్యాల జిల్లా మెట్‌పల్లికి, అదే విధంగా ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మాధవి లత బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారికి శుక్రవారం భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.హరినాథ్, ఉపాధ్యక్షులు కె.జయ, కార్యదర్శి కృష్ణ, సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి మాధవిలత

బ్యాంకు బీమా పథకాలపై ఖాతాదారులకు అవగాహన



మాట్లాడుతున్న ఏపీజీవీ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్

ఆత్మకూరు(ఎం): ఏపీజీవీ బ్యాంక్ ఖాతాదారులు బ్యాంక్ బీమా పథకాల్లో చేరాలని బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని లీడ్ బ్యాంక్ ఆదేశం మేరకు బ్యాంక్ వద్ద ఖాతాదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పీఎం జేజేబీవై బీమా పథకంలో చేరితే ఏడాదికి రూ.436లు చెల్లించాలని, ప్రమాదబీమా పథకం పీఎంఎస్‌బీవైలో చేరితే ఏడాదికి రూ.20 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అకౌంటెంట్ స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ భాను, క్యాషియర్ మహేష్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రామాంజులరెడ్డి తెలిపారు. పట్టణంలోని స్థానిక తాతనగర్‌లో నక్కల పద్మావతి భర్త ఆంజనేయులు భవన నిర్మాణ అనుమతులు పొందకుండా ఇంటిని నిర్మించినట్లు తెలిపారు. నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసినా స్పందించలేదని, దీంతో సదరు ఇంటిని కూల్చివేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో..

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో మున్సిపాలిటీకి చెందిన 10శాతం భూమిలో చేసిన అక్రమ నిర్మాణాన్ని కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం తొలగించారు. పట్టణంలోని 6వ వార్డులోని 92, 93 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో వెంచర్ ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీకి 10శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. ఇటీవల ఆస్థలంలో బేస్‌మెట్ వేసి ఇల్లు కట్టేందుకు ప్రయత్నం చేయగా.. స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు బేస్‌మెంట్‌ను కూల్చివేయించారు.



యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బేస్‌మెంట్‌ను కూల్చివేయిస్తున్న మున్సిపల్ సిబ్బంది

షామీర్‌పేట్ ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

బొమ్మలరామారం: కాంగ్రెస్ ప్రభుత్వం షామీర్‌పేట్ ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయకుండా పూర్తి చేసి మండల ప్రజలకు సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్ అన్నారు. శుక్రవారం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలంతో పాటు 9 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, నాయకులు సల్లూరి కుమార్, బ్రహ్మచారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జహంగీర్

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

భువనగిరిటౌన్: ఏఆర్ 36 మలేషియా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌లో పాల్గొని వివిధ పతకాలు సాధించిన భువనగిరి పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్‌ను కలెక్టర్ హనుమంతు కె.జెండగే శుక్రవారం కలెక్టరేట్‌లో సన్మానించారు. జిల్లా యువజన, క్రీడల అధికారి ధనుంజనేయులు మాట్లాడుతూ.. అనిల్ గతంలో రెండుసార్లు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ లో పాల్గొని 8 పథకాలను సాధించారని, అందులో రెండు గోల్డ్, రెండు సిల్వర్, నాలుగు బ్రౌంజ్ మెడల్స్ ఉన్నాయని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, నాగరాజు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవ సభలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జనార్దన్, భిక్షపతి, గద్దం నాగరాజు, బేజాడి కుమార్, సహదేవ్, నాగయ్య, కిష్టయ్య, సోమరాజు, సిద్దులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల అడ్డగింత

చౌటుప్పల్: పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో తాళ్లసింగారం జంక్షన్ సమీపంలో కార్పొరేట్ పాఠశాల వద్ద నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది అడ్డుకున్నారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం మున్సిపాలిటీకి స్థలం మార్టిగేజ్ చేయకుండా రోడ్డు వేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.



రోడ్డు పనులు అడ్డుకుంటున్న మున్సిపల్ సిబ్బంది

సంక్షిప్త సమాచారం

➡ **పరిహారం విడుదలపై హర్షం**

ఆత్మకూరు(ఎం): బునాదిగానికాల్వ పెండింగ్ పనుల నిర్మాణానికి అడ్డగూడూరు మండల భూనిర్వాసితులకు నష్ట పరిహారం కింద ప్రభుత్వం రూ. 266.65కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మకూరు(ఎం), మోత్కూరు, అడ్డగూడూరు, వలిగొండ, మోటకొండూరు మండలాల సీపీఐ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెడె చంద్రయ్య, ఉప్పల ముత్యాలు, కుసుమని హరిశ్చంద్ర, బోడ సుదర్శన్, మండల కార్యదర్శులు మారుపాక వెంకటేశం, అన్నెపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

➡ **నేడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

రామన్నపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. కుంకుడుపాముల, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల, దుబ్బాక, రామన్నపేట, బోగారం, ఇంద్రపాలనగరం, సిరిపురం, వెల్లంకి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

➡ **డ్రెయినేజీ కాల్వ పనులు ప్రారంభం**

భువనగిరిటౌన్: భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో రూ.3.60 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కాల్వలను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పంగరెక్క స్వామి, బొర్ర రాకేష్, నాయకులు పాల్గొన్నారు.

➡ **ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో భాగస్వామ్యం కల్పించాలి**

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో వేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో సీపీఐకు భాగస్వామ్యం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు కోరారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి వేముల భిక్షం, సహాయ కార్యదర్శి బత్తిని నరేష్, నాయకులు బొబ్బల లాల్‌రెడ్డి, కల్వల నర్సయ్య, మారుపాక అంజయ్య, యాసచ బుచ్చిరెడ్డి, మారుపాక యాదయ్య, దంతూరి యాదయ్య పాల్గొన్నారు.

➡ **గ్రామసభల ద్వారా కమిటీలు ఏర్పాటు చేయాలి**

వలిగొండ: ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసే ఇందిరమ్మ కమిటీలను కాంగ్రెస్ పార్టీ నాయకులే కాకుండా అఖిల పక్ష నాయకులతో గ్రామ సభల ద్వారా ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.

➡ **గ్రామ అభివృద్ధికే వినియోగించాలి**

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో 692 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని గ్రామ అభివృద్ధి సౌకర్యార్థం వినియోగించాలని గ్రామానికి చెందిన పలువురు నాయకులు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. వారిలో బొర్ర నర్సింహ, తిప్పారం భాను ప్రకాష్ తదితరులున్నారు.

➡ **ఓటు నమోదు చేసుకోవాలి**

వలిగొండ: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని బందారపు లింగస్వామి కోరారు. శుక్రవారం వలిగొండ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని లెక్చరర్లు, ఉపాధ్యాయులకు ఓటు నమోదు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, కృష్ణ, లక్ష్మీకాంత్ కుమార్, సుంకోజు భాస్కర్, సీలోజు శ్రీరాములు, రామనర్సు పాల్గొన్నారు.

➡ **ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

వలిగొండ: ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అన్నారు. శుక్రవారం వలిగొండ మండలంలోని దుప్పెల్లి, గోపరాజుపెల్లిలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, మహిళలకు రూ.2500 అందించాలన్నారు. కార్యక్రమంలో బోధ సుదర్శన్, సలిగంజి వీరాస్వామి, సంగిశెట్టి మాణిక్య రావు, ఎల్లంకి మహేష్, లక్ష్మీనారాయణ, నరిగ యాదయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

➡ **రేషన్ బియ్యం స్వాధీనం**

భువనగిరి క్రైం: తుర్కపల్లి మండలానికి చెందిన దరావత్ స్వరూపను ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యం సేకరిస్తుండగా శుక్రవారం భువనగిరిలోని తాతానగర్‌లో పోలీసులు అరెస్టు చేశారు. ఆమె వద్ద 4.5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్సై కుమారస్వామి తెలిపారు. ఆమెను కోర్టుకు సరెండర్ చేసి బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు.

➡ **ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

రామన్నపేట: మూసీ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను గురువారం రాత్రి రామన్నపేట పోలీసులు పట్టుకున్నారు. సమాచారం మేరకు కక్కిరేణి శివారులో శుక్రవారం తనిఖీలు నిర్వహించగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టుబడినట్లు తెలిపారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, డ్రైవర్లతోపాటు, యజమానులపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు.

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని శివారు వాగు నుంచి అనుమతిలేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు డ్రైవర్ శ్రీకాంత్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై రజినీకర్ తెలిపారు.

➡ **సీపీఎం మండల మహాసభను విజయవంతం చేయాలి**

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న సీపీఎం మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఆలేరురూరల్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 15 లక్షల మంది పేద విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌తో చదువుకుంటున్నారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. సర్టిఫికెట్లు, ఫీజు బకాయిలు రాక విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ దీపక్‌చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి కిరణ్, హరీష్, రవితేజ, నర్సింహులు పాల్గొన్నారు.



రైల్వేగేటు వద్ద మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, నాయకులు